క్లుప్తంగా

తాగునీటి సమస్య లేకుండా చర్యలు



గడివేములలో కొత్తగా వేస్తున్న బోరును పరిశీలిస్తున్న దృశ్యం

గడివేముల: వేసవి కాలంలో గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు జెడ్పీటీసీ సభ్యుడు ఆర్‌బీ చంద్రశేఖరరెడ్డి తెలిపారు. మంగళవారం మండల కేంద్రమైన గడివేములలో బీసీ కాలనీలో నూతనంగా బోరును వేయించారు. ఆయన మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి సమస్యలు రాకుండా ముందస్తుగా గ్రామాల్లో బోర్లను వేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాలచెన్ని, వైఎస్సార్‌సీపీ నాయకుడు దేశం నాగేశ్వరరెడ్డి తదితరులు ఉన్నారు.

మారందొడ్డిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం



హెల్త్ క్యాంప్‌నకు తరలివచ్చిన ప్రజలు

సి.బెళగల్: మండల పరిధిలోని మారందొడ్డిలో మంగళవారం అధికారులు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. క్యాంప్ డాక్టర్లు వాసు, సయ్యద్‌బాష, కంటి వ్యాధి నిపుణుడు సంపత్ గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరం మేరకు ఉచితంగా మందులను అందజేశారు. 352 మంది వైద్య సేవలను అందించినట్లు పోలకల్ పీహెచ్‌సీ డాక్టర్ శ్రావణి తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

కోలుకోలేక వృద్ధురాలు మృతి

గడివేముల: మండల పరిధిలోని చిందుకూరు గ్రామానికి చెందిన ఓ వృద్ధురాలు గడ్డిమందు తాగి చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందినట్లు ఎస్‌ఐ బీటీ వెంకటసుబ్బయ్య మంగళవారం తెలిపారు. ఎస్‌ఐ తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన పసుల వెంకటేశ్వరమ్మ (51) కొన్ని రోజులుగా వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడేది. దీంతో జీవితంపై విరక్తి చెంది ఈ నెల 10న ఇంట్లో ఎవరు లేని సమయంలో గడ్డి మందు తాగింది. గమనించిన కటుంబసభ్యులు చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కోలుకోలేక మంగళవారం మృతి చెందింది. కుమారుడు శివ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ చెప్పారు.

జగనన్న మళ్లీ సీఎం కావాలంటూ బైక్ యాత్ర

- కోడుమూరులో ఘనంగా స్వాగతం పలికిన వైఎస్సార్‌సీపీ నాయకులు



యాత్రికుడు సన్యాసిరావుతో వైఎస్సార్‌సీపీ నాయకులు

కోడుమూరు రూరల్: శ్రీకాకుళ జిల్లా, గార మండలం, అంపోలు గ్రామానికి చెందిన సన్యాసిరావు ట్యాక్సీ డ్రైవర్ గా పనిచేస్తూ సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితుడయ్యాడు. వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎంగా వస్తేనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందన్న ఉద్దేశ్యంతో బైక్‌పై రాష్ట్రంలోని 175నియోజకవర్గాల్లో పర్యటించి ప్రజలకు జగనన్న పథకాలపై అవగాహన కల్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాడు. ఈ మేరకు జనవరి 25న అంపోలు గ్రామం నుంచి బైక్‌పై ఒంటరిగా బయలుదేరి ఇప్పటి వరకు 56నియోజకవర్గాల్లో పర్యటించారు. సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ మేరకు కోడుమూరుకు బైక్‌పై వచ్చిన సన్యాసిరావుకు వైఎస్సార్‌సీపీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. సన్యాసిరావు మాట్లాడుతూ గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా పేద ప్రజలను పట్టించుకోలేదన్నారు. సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మాత్రం నిరంతరం పేద ప్రజల సంక్షేమం కోసం పరితపిస్తున్నాడు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో మళ్లీ జగనన్నే గెలిచి సీఎం కావాలన్న సంకల్పంతో రాష్ట్రంలోని 175నియోజవర్గాల్లో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నానని చెప్పారు. మళ్లీ సీఎంగా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి వస్తేనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలిపారు.

నేడు మొల్లమాంబ జయంతి

కర్నూలు(అర్బన్): కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ (మొల్ల) జయంతిని ఈ నెల 13వ తేదీన అధికారికంగా నిర్వహించనున్నట్లు జిల్లా బీసీ సంక్షేమ, సాధికారత అధికారిణి పి. వెంకటలక్షుమ్మ తెలిపారు. ఉదయం 10.30 గంటలకు కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించనున్న కార్యక్రమంలో మొల్లమాంబ చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ డా.జి. సృజన పూలమాల వేసి నివాళులర్పిస్తారన్నారు.

పేదవాడికి అండగా వైఎస్సార్‌సీపీ

- ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి
- ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవం
- మహానేత వైఎస్సార్ విగ్రహానికి నివాళి





పాణ్యంలో వైఎస్‌ఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కాటసాని, పీపీ నాగిరెడ్డి, శరీన్‌నగర్‌లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

పాణ్యం : రాష్ట్రంలో ప్రతి పేదవాడికి వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, నియోజకవర్గ పార్టీ పరిశీలకులు పీపీ నాగిరెడ్డి అన్నారు. మంగళవారం వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పాణ్యంలోని మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ ఆవిర్భవించినప్పటి నుంచి నేటి వరకూ పేదవాడికి అండగా ఉందన్నారు. పార్టీ పుట్టినప్పటి నుంచి అనేక అవరోధాలను దాటి గ్రామీణ స్థాయిలో బలోపేతం అయ్యిందని చెప్పారు. వైఎస్సార్‌సీపీతోనే రాష్ట్రాభివృద్ధి, పేదల ఆర్థికాభివృద్ధి సాధ్యమన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 2004లో అమలు చేసిన సంక్షేమ పథకాలకు మిన్నగా ఆయన తనయుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హమీలన్నీ అమలు చేశారని గుర్తుచేశారు. అంతకు ముందు పాణ్యం బస్టాండ్‌లో జెండా ఎరగవేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సద్దల సూర్యనారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ సుబ్బరాయుడు, కో ఆప్షన్ సభ్యులు, జాకీర్‌హుసేన్, ఎల్ల గౌడ్, సిమెంట్‌నగర్‌బాషా, ఆటో మాబు, చాంద్‌బాషా, టైలర్‌బాషా, ఉప సర్పంచ్ పాలం చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే రాజన్న రాజ్యం

కల్లూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాజన్న రాజ్యం సాధ్యమవుతుందని వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 13 వసంతాలు పూర్తి చేసుకుని 14వ సంవత్సరంలోకి అడుగుపెట్టడంతో మంగళవారం కల్లూరు అర్బన్ శరీన్‌నగర్‌లో దివంగతనేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, మహిళలకు ప్రభుత్వంలో, పార్టీలో ఉన్నత పదవులు ఇచ్చి వారిని ఎదిగేలా చేసిన పార్టీ వైఎస్సార్‌సీపీ అన్నారు. రాబోయ్యే ఎన్నికల్లో రాష్ట్రానికి మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సుదర్శన్‌రెడ్డి, నారాయణరెడ్డి, శ్వేతారెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, శ్రీనివాసులు, కల్లూరు సింగిల్ విండో చైర్మన్ శివశంకర్‌రెడ్డి, నాయకులు శివారెడ్డి, నాగమద్దిలేటి, జయన్న, ఫిలిప్, హుస్సేన్ ఆలం తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన



కోడుమూరులో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

కోడుమూరు రూరల్: రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో పాలన కొనసాగిస్తున్నారని కోడుమూరు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రమేష్‌నాయుడు అన్నారు. మంగళవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కోడుమూరులో ఘనంగా నిర్వహించారు. ప్రవీణ్ రైస్ మిల్లులో దివంగత మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాళవేసి నివాళులర్పించడంతో పాటు,కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రమేష్‌నాయుడు మాట్లాడుతూ గ్రామ సచివాలయాలు వలంటరీ వ్యవస్థ ద్వారా ప్రజల ముంగిటకే పాలన తెచ్చిన ఘనత సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటేష్, జగదీష్, రవి, సాయి, వంశీ, శ్యాం, లింగన్న, వీరన్న, గోపి, సురేష్, పుల్లయ్య, రాజారమేష్, మాదన్న, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం

కర్నూలు సిటీ: వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కర్నూలు రూరల్ మండల పరిధిలోని గార్గేయపురం గ్రామంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కోడుమూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ డా.ఆదిమూలపు సతీష్, కూడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, కేడీసీసీ చైర్మెన్ ఎస్వీ విజయ మనోహరి, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పేదలు ఆర్థికంగా అభివృద్ధి చెందారన్నారు. వైఎస్‌ఆర్ మరణం తరువాత ఆయన ఆశయ సాధన కోసం, ప్రజలకు ఇచ్చిన మాట కోసం ఆనాడు జగనన్న కాంగ్రెస్ పార్టీ నుంచి బయటికి వచ్చి వైఎస్సార్‌సీపీని స్థాపించారని గుర్తు చేశారు. 2019 ఎన్నికల హామీలలో 99 శాతం అమలు చేసిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నెహిమియా, సింగిల్ విండో చైర్మన్లు వినయ్ కుమార్ రెడ్డి, శేషిరెడ్డి, వంశీకృష్ణరెడ్డి, గూడూరు జెడ్పీటీసీ మౌలాలి, బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, రామకృష్ణ యాదవ్, వీరభద్రారెడ్డి, గోపాల్ రెడ్డి, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, వెంకాయపల్లె ఎల్లమ్మ ఆలయ కమిటీ చైర్మెన్ మహేశ్వర రెడ్డి, వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు ప్రశాంత్, రేమట సంపత్‌కుమార్, గార్గేయపురం ఏసేపు, సురేష్, జనార్ధన్ రెడ్డి, బి.తాండ్రపాడు చిన్న లక్ష్మన్న, మోహన్‌బాబు, శివుడు, శివకుమార్, తిరుపాల్, వెంకట్రామిరెడ్డి, అసిమూల్లా, సలావుద్దీన్, ప్రదీప్‌చందు, పంచలింగాల వెంకటేశ్వర్‌రెడ్డి, జి.శింగవరం వెంకటేశ్వరరెడ్డి, రవిరెడ్డి, దిగువపాడు మాజీ సర్పంచ్ భాస్కర్ రెడ్డి, బాబు, జార్జీ, తదితరులు పాల్గొన్నారు.



ఆదిమూలపు సతీష్, కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, ఎస్వీ విజయ మనోహరి, ఎస్వీ మోహన్ రెడ్డిని సన్మానిస్తున్న స్థానికులు, పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

మహిళల చిరు నవ్వులే జగనన్నకు ఆశీర్వాదం



మహిళలకు చెక్కును అందిస్తున్న కుడా చైర్మన్ కోట్ల హర్ష, వైఎస్సార్‌సీపీ కోడుమూరు ఇన్‌చార్జ్ ఆదిమూలపు సతీష్

గూడూరు: మహిళల ముఖాల్లో చిరు నవ్వులే జగనన్నకు ఆశీర్వాదమని కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన రెడ్డి అన్నారు. మంగళవారం గూడూరులో వైఎస్సార్ చేయూత 4వ విడత సంబరాలు ఘనంగా జరిగాయి. వైఎస్సార్సీపీ కోడుమూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆదిమూలపు సతీష్, జెడ్పీటీసీ మౌలాలి, ఎంపీపీ సునీత, మున్సిపల్ చైర్మన్ జులుపాల వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్‌లు పీఎస్ అస్లామ్, బోయ లక్ష్మన్న, మహిళలతో కలిసి ఆయన సీఎం జగన్ చిత్ర పటానికి మహిళలు పాలాభిషేకం చేశారు. కేక్ కట్ చేసుకుని మహిళలు సంబరాలు చేసుకున్నారు. పట్టణానికి చెందిన 1516 మంది మహిళలకు రూ.2.84 లక్షలు, రూరల్ పరిధిలోని 1320 మహిళలకు రూ.2.48 లక్షలు చెక్కులను మహిళలకు అందించారు. అనంతరం కుడా చైర్మన్ మాట్లాడుతూ మహిళా సాధికారితకు సీఎం జగన్ అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. పేద మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే జగనన్న లక్ష్యం అన్నారు. గత టీడీపీ హయంలో మహిళలను కేవలం ఓటు బ్యాంక్‌గానే చూశారని విమర్శించారు. వైఎస్సార్సీపీ కోడుమూరు సమన్వయకర్త అదిమూలపు సతీష్ మాట్లాడుతూ రాజకీయాలలో 40 ఏళ్ల రాజకీయ అనుభవం ఉందని చెప్పుకునే చంద్రబాబుకు ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసే ధైర్యం లేదని ఎద్దేవా చేశారు. మరోమారు మాయ మాటలతో మభ్యపెడుతున్న చంద్రబాబుకు ఓటుతో మరోమారు గుణపాఠం చెప్పాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దివాకరరెడ్డి. ఎంపీడీఓ కుమారి జయశ్రీ,, కర్నూలు జెడ్పీటీసీ ప్రసన్నకుమార్, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు రజియా, మెప్మా సీఎంఓ సూర్యనారాయణ, ఏపీఎం చక్రధర్, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు జే.ఆబల్, కౌన్సిలర్లు కుమార్, నంద కిషోర్, చనుగొండ్ల మహేశ్వరరెడ్డి, ఉల్చాల విష్ణువర్ధన్‌రెడ్డి, సత్యాలు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతే ప్రభుత్వ ధ్యేయం

- నాలుగో విడత వైఎస్సార్ చేయూత చెక్కు పంపిణీ
- గడివేముల మండలంలో 2752 మందికి రూ.5.16 కోట్లు పంపిణీ
- పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి



గడివేములలో వైఎస్సార్ చేయూత నమూనా చెక్కును మహిళలకు అందిస్తున్న ఎమ్మెల్యే కాటసాని

గడివేముల: మహిళా సాధికారతే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ధ్యేయమని వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన గడివేములలోని ఎంపీడీఓ కార్యాలయంలో నాలుగో విడత వైఎస్సార్ చేయూత కింద మంజూరైన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతిఒక్కరూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని కొనియాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన పేద మహిళందరికీ ఆర్థికంగా ఆండగా నిలిచేలా వైఎస్సార్ చేయూత పథకాన్ని ప్రారంభించారన్నారు. మండలంలో 45 నుంచి 60 ఏళ్లు నిండిన 2,752 మందికి ఒక్కొక్కరికి రూ.18,750 వ్యక్తిగత ఖాతాలలో జమచేయడం జరిగిందని చెప్పారు. ఇచ్చిన మాటను నిలుపుకున్న సీఎం వైఎస్ జగన్‌ను రానున్న ఎన్నికల్లో మళ్లీ సీఎంగా ఆశీర్వదించాలని కోరారు. అనంతరం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. రూ.5.16 కోట్ల నమూనా చెక్కును మహిళలకు అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ పీపీ నాగిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు ఆర్‌బీ చంద్రశేఖరరెడ్డి, ఎంపీడీఓ శివరామిరెడ్డి, ఎంపీటీసీ మహేశ్వర్‌రెడ్డి, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు వెంకటేశ్వర్లు, ఐక్య సంఘం అధ్యక్షురాలు అనురాధ, వైఎస్సార్‌సీపీ నాయకులు దేశం నాగేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాణ్యంలో 2,821 మందికి రూ. 5. 29 కోట్లు మంజూరు

పాణ్యం: మండల కేంద్రంలో శ్రీ కృష్ణ కల్యాణ మండపంలో వైఎస్సార్ చేయూత కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు, మార్క్‌ఫెడ్ చెర్మన్ పీపీ నాగిరెడ్డి హాజరైయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మండలానికి సంబంధించి వైఎస్సార్ చేయూత కింద 2,821 మంది అక్కాచెల్లెమ్మలకు నాల్గవ విడతగా రూ. 5కోట్ల 29 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. నాలుగు సంవత్సరాల కాలంలో చేయూత ద్వారా రూ. 20కోట్లకు పైగా నిధులు అందించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మహిళల ఆర్థిక పరిపుష్టికి కృషి చేశారన్నారు. వీటితో పాటు ఆసరా, సున్నావడ్డీ, బ్యాంక్ లింకేజీ రుణాలు, ఇతర రాయితీ రుణాలను అందించి స్వయం సహాయక సంఘాల అభివృద్ధి కృషి చేశామన్నారు. ఎన్నికలు వస్తున్నాయి కాబట్టి మోసకాకారి చంద్రబాబు ఇళ్ల వద్దకు వస్తున్నారని, వారి మటాటలను నమ్మొద్దని ఎమ్మెల్యే హెచ్చరించారు.

తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోండి



సమస్యలను వివరిస్తున్న కౌన్సిలర్లు

గూడూరు: వేసవిలో నీటి ఎద్దడి ఏర్పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కౌన్సిలర్లు కోరారు. మంగళవారం మున్సిపల్ చైర్మన్ జులుపాల వెంకటేశ్వర్లు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశంలో కౌన్సిలర్లు దస్తగిరి, రత్నమ్మ, పద్మావతి తదితరులు మాట్లాడుతూ పట్టణంలో తీవ్రంగా తాగు నీటి ఎద్దడి ఏర్పడిందని, అధికారుల దృష్టికి తెచ్చినా స్పందించలేదని ఆవేదన వ్యక్త చేశారు. మున్సిపల్ కమిషనర్ దివాకర రెడ్డి మాట్లాడుతూ తుంగభద్ర జలాశయం నీరు అడుగంటడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామన్నారు. కో ఆప్షన్ మెంబర్ రామాంజనేయులు మాట్లాడుతూ బస్టాండ్‌లో తోపుడు బండ్లు అడ్డదిడ్డంగా నిర్వహిస్తున్నారని, బస్సుల రాకపోకలకు, ప్రయాణికులకు తీవ్ర ఇబ్బంది కరంగా ఉందన్నారు. టౌన్ ప్లానింగ్ అధికారిని పంపంచి తోపుడు బండ్లను తొలగింపునకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చారు. కౌన్సిలర్ బుడ్డంగలి మాట్లాడుతూ గతేడాది వారపు సంత మార్కెట్ కాంట్రాక్టర్ మున్సిపాల్టీకి బకాయి పడ్డారని తెలుపగా మున్సిపల్ యాక్ట్ చట్టం మేరకు నోటీసులు పంపి చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్‌లు పీఎస్ అస్లామ్, బోయ లక్ష్మన్న, ఏఈ నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఓర్వకల్లులో ఉరుసు



ఉరుసుకు ముస్తాబైన స్వాముల వారి దర్గా

ఓర్వకల్లు : మండల కేంద్రంలో వెలసిన హజరత్ సయ్యద్‌సుల్తాన్ మహమూద్‌షా ఖాద్రి భక్తుల పాలిట దివ్యమూర్తిగా వెలుగొందుచున్నారు. స్వాముల వారి ఉరుసు మహోత్సవం బుధవారం నుంచి ప్రారంభమవుతున్నట్లు దర్గా పీఠాధిపతులు ఎస్‌ఎండీ నజురుల్లాషా ఖాద్రి తెలిపారు. కార్యక్రమంలో భాగంగా బుధవారం రాత్రి 10 గంటలకు స్వాముల వారికి సత్యంగము, అర్ధరాత్రి 2 గంటలకు గురువుల వారి స్వగృహం నుంచి ఊరేగింపుగా వెళ్లి స్వాముల వారి దర్గాలో గంధోత్సవం నిర్వహిస్తామన్నారు. గురువారం ఉదయం ఉరుసు సందర్భంగా ఆటలపోటీలు, సాయంత్రం జెండాలు ఎక్కించే కార్యక్రమాలు ఉంటాయన్నారు.. రాత్రి 10 గంటలకు ఖవ్వాలి, పాటల కచేరి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శుక్రవారం స్వాముల వారి దర్గాలో ఫాతెహాలు, సాయంత్రం కిస్తీలు నిర్వహిస్తారు.

ఆటల పోటీలు

ఈ నెల 14న ఉదయం 10 గంటలకు జిల్లా స్థాయి కబడ్డి పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎస్‌ఎండీ షఫి అల్లాషా ఖాద్రి తెలిపారు. విజేతలకు వరుసగా రూ.15 వేలు, రూ.10 వేలు, రూ.5 వేలు, రూ.3 వేల చొప్పున నగదు బహుమతులను ప్రదానం చేస్తామన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు రూ.500లు ప్రవేశరుసుం చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు 8790708391 సెల్ నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

15న వాలీబాల్ పోటీలు

ఈ నెల 15న ఉదయం 10 గంటలకు జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు ఉంటాయన్నారు. విజేతలైన జట్లకు వరుసగా రూ.5వేలు, రూ.3 వేలు, రూ.2 వేలు, రూ.వెయ్యిల చొప్పున నగదు బహుమతులు అందజేస్తామన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు రూ.200లు ప్రవేశం రుసుం చెల్లించి వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. అదేవిధంగా ట్రాక్టర్ రివర్స్ పోటీలు, స్లో మోటర్ సైకిల్ పోటీలు జరుగుతాయని తెలిపారు. వివరాలకు 9052216511 సెల్ నంబర్లను సంప్రదించాలని సూచించారు.

అన్ని వార్డుల్లో మౌలిక వసతులు

కల్లూరు: నగరంలోని అన్ని వార్డుల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు నగర మేయర్ బీవై రామయ్య, ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి కల్లూరు అర్బన్ 19వ వార్డు మారుతీ నగర్‌లో రూ.50 లక్షలతో, సోమిశెట్టి నగర్‌లో రూ.50 లక్షలతో, 20వ వార్డులోని వివిధ కాలనీల్లో రూ.70 లక్షలతో సీసీ రోడ్ల ఏర్పాటుకు వారు భూమిపూజలు నిర్వహించి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్, ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సహకారంతో నగర అభివృద్ధి శరవేగంగా జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్నారన్నారు. గత టీడీపీ పాలనకు, ప్రస్తుత వైఎస్సార్‌సీపీ పాలనకు తేడాను గమనించాలని ప్రజలను కోరారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో టీడీపీ నాయకులు చెప్పే కళ్లబొల్లి మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. మంచి చేసిన తమ ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రేణుక, కార్పొరేటర్లు, నాయకులు భీమశంకర్‌రెడ్డి, రంగారెడ్డి, గోపాల్ రెడ్డి, యూనస్, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ మోసపూరిత మాటలు నమ్మొద్దు



ఓర్వకల్లులో గ్రంథాలయ భవనం శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

గడివేముల: ఎన్నికల సమయంలో చంద్రబాబు చెప్పే మోసపురిత మాటలను నమ్మవద్దని వైఎస్సార్ సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. గని గ్రామంలో అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు వచ్చిన ఆయనకు ఎంపీపీ నాగమద్దమ్మ, ఉప సర్పంచ్ శివానందరెడ్డి, ప్రతాపరెడ్డి రాము ఘనంగా స్వాగతం పలికారు. మండల పరిధిలోని గని గ్రామంలో రూ.26.59 కోట్ల పనులను ప్రారంభించారు. అలాగే జెడ్పీ హైస్కూల్‌ను నాడు-నేడు పథకం, సోలార్ నిధులు రూ.1.39 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులు ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. టీడీపీ నాయకులు ప్రజలకు మభ్యపెట్టి మాటలు చెబుతున్నార్నారు. 2014 ఎన్నికల సమయంలో చంద్రబాబు ఇచ్చిన హామీలను నేరవేర్చకుండా మోసం చేశారని గుర్తు చేశారు.

అభివృద్ధిని అడ్డుకుంటున్న టీడీపీ నాయకులు

గని గ్రామంలో ముస్లిం సోదరుల కోసం కమ్యూనిటీ హాల్‌ను నిర్మిస్తుంటే టీడీపీ నాయకులు కోర్టులకు వెళ్లి స్టే తీసుకురావడం దారుణమని ఎమ్మెల్యే కాటసాని అన్నారు. ప్రజలు, గ్రామాలు, రైతులు బాగుంటే వారికి నచ్చదన్నారు. మంచాలకట్ట చెరువుకు లిఫ్ట్ ఏర్పాటు చేసి ఆయకట్టు రైతులకు రెండు కార్లకు సాగునీటిని అందించడంతో పంటలు బాగా పండాయన్నారు. గతంలో అధికారంలో టీడీపీ నాయకులు గ్రామాలాభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. అనంతరం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డిని గ్రామస్తులు, రైతులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సోలార్ సీఈఓ మురళీకృష్ణారెడ్డి, పాణ్యం మాజీ జెడ్పీటీసీ సూర్యనారాయణరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ పోగుల చంద్రశేఖరరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు శివరామిరెడ్డి, వైస్ ఎంపీపీ కాలునాయక్, జేసీఎస్ చైర్మన్ నాగేశ్వరరెడ్డి, జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు శిరుప శ్రీనివాసరెడ్డి, సర్పంచ్‌లు కత్తి తులసమ్మ తదితరులు పాల్గొన్నారు.

పాణ్యంలో అభివృద్ధి పనులు ప్రారంభం

పాణ్యం: పాణ్యం చరిత్రలో కనీవిని ఏరుగని రీతిలో అభివృద్ధికి చేసి చూపామని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. పాణ్యంలోని హెచ్‌పీ గ్యాస్ నుంచి పాన్‌చావిడి వరకు రూ.10లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనేజీ కాల్వలు, పాన్ చావిడి నుంచి నంద్యాల పలగాడి వరకు రూ.10లక్షలతో పూర్తి చేసిన సీసీరోడ్డు, డ్రైనేజీ కాల్వను ప్రారంభించారు. అలాగే ఎన్‌హెచ్ సర్వీస్ రోడ్డు నుంచి ఎంపీడీఓ కార్యాలయ వెనుక వరకు రూ. 10లక్షలతో సీసీ, డ్రైనేజీ కాల్వలు పూర్తి కావడంతో ప్రారంభించారు. నంద్యాల పలగాడి వద్ద బొడ్రాయికి ప్రతిష్టలో పాల్గొన్నారు. ఇటీవల మృతిచెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు సంటెన్న కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సద్దల సూర్యనారాయణరెడ్డి, ఎంపీపీ ఉసేనబీ, వైస్ ఎంపీపీలు వెంకటేశ్వర్లు, పార్వతమ్మ, కో- ఆప్షన్ సభ్యుల జాకీర్, మండల సమాఖ్య అధ్యక్ష్యురాలు సరళమ్మ, సర్పంచ్ మేకల పల్లవి, ఉప సర్పంచ్ పాలం చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు

ఓర్వకల్లు : గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన ఓర్వకల్లు గ్రామంలో సుమారు రూ.25 లక్షలతో నిర్మించిన నూతన గ్రంథాలయ భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక గ్రంథాలయ వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రధాన్యత ఇచ్చారని తెలిపారు. నిరుద్యోగ యువతను దృష్టిలో పెట్టుకొని గ్రంథాలయాధికారులతో మాట్లాడి రూ.25లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. దీంతో పాత గ్రంథాలయం స్థానంలో ఆధునిక వసతులతో కూడిన కొత్త గ్రంథాలయాన్ని నిర్మించామన్నారు. అనంతరం వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. మార్కెట్ యార్డు చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ తిప్పన్న, జెడ్పీటీసీ సభ్యులు రంగనాథ్‌గౌడు, గ్రామ సర్పంచు నాగేశ్వరమ్మ, సింగిల్ విండో చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, ఏపీఈఐడీసీ డీఈ గోన నాగరాజు, ఏఈలు సురేంద్రకుమార్, రఘుమధుమోహన్, శాఖా గ్రంథాలయాధికారులు హనుమాన్‌నాయక్, కవితాబాయి, కృష్ణారెడ్డి, గోవిందరెడ్డి, మధు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.